




# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

గురువారం, ా
అక్టోబర్ 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

- బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తే బెల్టు తీయండి
- ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి



రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు.నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి

- మిగతా 2వ పేజీలో

## గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి...

- డిప్యూటీ సీఎం పవన్‌తో ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధుల భేటీ..
- పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు..
- 4 గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుందన్న పవన్..

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా

- మిగతా 2వ పేజీలో




## జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఇది అభివృద్ధి పాలనకు, అరాచక పాలనకు మధ్య జరుగుతున్న ఎన్నిక
- సునీత గోపీనాథ్‌కు అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయి
- కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడానికి వారంతా ఎదురుచూస్తున్నారు

2లో

## అమెరికా నుంచి చమురు కొనుగోలు చేస్తాం కానీ: భారత్ షరతు

- సరైన ధరకు లభిస్తేనే ఈ అంశాన్ని ఆలోచిస్తామని వెల్లడి
- ఈ మేరకు వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడి
- అమెరికా నుంచి చమురు దిగుమతికి ఒప్పందం జరిగితే టారిఫ్ తగ్గే అవకాశం



## రేపు కేబినెట్ లో కీలక నిర్ణయం

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక సమీక్ష
- హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం
- టిమ్స్ హాస్పిటల్స్ పనులకు వేగం.. పేద ప్రజలకు వైద్యం
- రేపు కేబినెట్ నిర్ణయం, 30 నెలల్లో నాణ్యమైన రోడ్ల లక్ష్యం



## తొలితరం గాయని రావు బాలసరస్వతి మృతి


- సినీ పరిశ్రమకు తీరని లోటు అన్న రేవంత్ రెడ్డి
- తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయారన్న బాలకృష్ణ

## పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..

- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ
- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ
- వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన



జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని అంచనా. ఈ క్రమంలో ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి విచ్చేయనున్నారు. కర్నూలు



2లో

## నిన్న మల్లోజుల.. నేడు ఆశన్న

- ఛత్తీస్‌గఢ్ సీఎం ఎదుట లొంగిపోనున్న కేంద్ర కమిటీ సభ్యుడు వాసుదేవరావు
- ఆయనతోపాటు జనజీవన స్రవంతిలోకి 60 మంది
- ఉమ్మడి ఏపీలో కీలక ఆపరేషన్లలో ఆశన్న పాత్ర
- బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోనే 78 మంది లొంగుబాటు
- వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ నేత రాజమన్



## మాది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు

- హైదరాబాద్‌లా విశాఖ ముఖచిత్రం మారుతుంది
- వచ్చే నెల నుంచి మరిన్ని పెట్టుబడుల రాక
- గూగుల్ డేటా సెంటర్ కోసం ఎంతో కృషి
- మెడికల్ కాలేజీల నుంచి బయటకు రాలేదు
- ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు అప్పగించలేదు
- ఆర్థిక పరిస్థితుల వల్లే పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యం
- వైసీపీ రాష్ట్రానికి హానికరం: మంత్రి లోకేశ్

# కండరాల క్షీణిత బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

**చౌటుప్పల్ ఎమ్మార్వో మీరాబాయి**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 15

చౌటుప్పల్ మండల పరిధిలో జయ శ్రీ ఫంక్షన్ హాల్ నందు సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన కర్నాటి స్వప్న అనిల్ దంపతుల సహకారంతోని చౌటుప్పల్ మండలం లో ఉన్న 50 మంది కండరాల క్షీణత వెన్నుముక మరియు తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను స్థానిక ఎమ్మార్వో మీరాబాయి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ బాధితుల సమస్యలు వివరిస్తూ నిత్య నరకయాతన ఒకరి మీద ఆధారపడి జీవించే జీవనశైలి ఒకరి సహకారం లేనిది కాలు చేయి కూడా కదపలేని పరిస్థితి సొంతంగా ఏ పని చేస్తూ లేరు వివరించారు. ఈ నిత్యవసర సరుకులతో దీపావళి పండుగ ముందే వచ్చిందని సంబరపడ్డారు భరోసా కల్పించిన మనసున్న దాతకు కృతజ్ఞత తెలిపారు. ఎమ్మార్వో కి కొంత స్థలం మా బాధితుల కోసం కేటాయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మార్వో మీరాబాయి మాట్లాడుతూ ధైర్యంగా ఉండండి అధైర్య పడొద్దు చదువుకునే వాళ్లు ఇంకా బాగా చదవండి చదివే మనకు మన ఎదుగుదలకు ఉపయోగపడుతుంది మీరు కోరినట్టుగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో దివ్యాంగులు కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన... పబ్బు రాజు గౌడ్

వార్త మ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ నిషేధిత జాబితా తమ భూములను నుంచి తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపురం రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106లో అల్లాపురం రైతులకు పట్టా భూములున్నాయని, 2018లో రైతులకు పాస్ బుక్కులు ఇచ్చారని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి దాదాపు 8సంవత్సరాలు అవుతున్నా, అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు అర్థ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏడి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్



106ను సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వాళ్ళు అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులున్నారు.

# రోడ్డు భద్రత పై ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బేగంపేట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15...హైదరాబాద్ కమీషనర్ వి. సి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్ ఆదేశాల మేరకు బుధవారం సికింద్రాబాద్ లోనీ స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూవాహన దారులు హెల్మెట్ సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.కారు నడిపేటప్పుడు డ్రైవర్ ముందు సీటులో ఉన్నవారు తప్పనిసరిగా సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు.వెనుక సీట్లలో ఉన్నవారు కూడా పెట్టుకోవడం సురక్షితం అన్నారు.మద్యం సేవించి నడపరాదని మద్యం లేదా మరేదైనా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనం నడపడం చట్టరీత్యా నేరం అని అది అత్యంత ప్రమాదకరం అని పేర్కొన్నారు. వేగ పరిమితి పాటించడం: నిర్దేశించిన వేగ పరిమితులను ఎల్లప్పుడూ పాటించాలి. అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణం.ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం: రెడ్ లైట్ వద్ద ఆగడం, గ్రీన్ లైట్ వద్ద వెళ్లడం వంటి ట్రాఫిక్ సిగ్నళ్లను ఖచ్చితంగా పాటించాలి.లైన్ డిసిప్లిన్: సరైన లైన్‌లో నడపాలి మరియు లైన్ మారేటప్పుడు ఇండికేటర్లను ఉపయోగించాలి. అకస్మాత్తుగా లైన్లు మారకూడదు. ...సురక్షిత దూరం పాటించడం: ముందు వెళ్తున్న వాహనానికి మరియు మీ వాహనానికి మధ్య సురక్షితమైన దూరాన్ని పాటించాలి. ఇది అకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి వచ్చినప్పుడు ఉపయోగపడుతుంది.....మొబైల్ ఫోన్ వాడకం నివారించడం: డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడటం లేదా వాడటం చాలా ప్రమాదకరం. దృష్టి మరలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ....ఇండికేటర్ల వాడకం: తిరిగే ముందు, లైన్ మారే ముందు లేదా ఆపే ముందు సరైన ఇండికేటర్లను ఉపయోగించాలి. ....వాహన కండిషన్: వాహనాన్ని ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించి మంచి కండిషన్‌లో ఉంచుకోవాలి. టైర్లు, బ్రేకులు, లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి. ఓవర్‌టేకింగ్ జాగ్రత్త: అవసరం అయితేనే, సురక్షితమైన పరిస్థితులలో, సరైన సూచనలతో ఓవర్‌టేక్ చేయాలి. వంతెనలు, మలుపుల వద్ద ఓవర్‌టేక్ చేయరాదు. ....అత్యవసర వాహనాలకు దారి ఇవ్వడం: అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటి అత్యవసర వాహనాలకు వెంటనే దారి ఇవ్వాలి.పాదచారులకు: ఫుట్‌పాత్‌పై నడవడం: ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌పైనే నడవాలి. ఫుట్‌పాత్ లేనిచోట రోడ్డుకు కుడివైపున (ఎదురుగా వచ్చే వాహనాలు కనపడేలా) నడవాలి. జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం: రోడ్డు దాటడానికి జీబ్రా క్రాసింగ్‌లను, పాదచారుల వంతెనలను లేదా సబ్‌వేలను ఉపయోగించాలి.చూసి దాటడం: రోడ్డు దాటే ముందు కుడి, ఎడమ వైపులా జాగ్రత్తగా చూసి, వాహనాలేవీ రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే దాటాలి.ఆగి ఉన్న



వాహనాల మధ్య నుండి దాటరాదు: ఆగి ఉన్న బస్సులు లేదా ఇతర పెద్ద వాహనాల ముందు లేదా వెనుక నుండి అకస్మాత్తుగా రోడ్డు దాటకూడదు....ఫోన్ వాడకం తగ్గించడం: రోడ్డుపై నడిచేటప్పుడు లేదా దాటేటప్పుడు ఫోన్ వాడకం లేదా ఇయర్‌ఫోన్స్ పెట్టుకోవడం వల్ల దృష్టి మరలి ప్రమాదాలు జరగవచ్చు.ఈ నియమాలను పాటించడం ద్వారా మన ప్రయాణాలను సురక్షితంగా మార్చుకోవచ్చు మరియు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. గుర్తుంచుకోండి, "జాగ్రత్తగా ప్రయాణించండి, సురక్షితంగా గమ్యం చేరండి"....ట్రాఫిక్ అడ్మిన్ ఏసీపీ జి. లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను అందరూ తప్పకుండా పాటించాలి. అంతే కాకుండా విద్యార్థులు సమాజంలో జరిగే నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యంగా యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అని చెప్పారు.అదేవిధంగా నార్త్ జోన్ ఏసిపి జి.శంకర్ రాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై తనదైన శైలిలో పాట రూపంగా పాడి వినిపించారు.నాగుల అశోక్ ఇన్స్పెక్టర్ టిటిఐ బేగంపేట మాట్లాడుతూ పి పి టీ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు సహకరించాలి రోడ్ దాటునప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి .ప్రతి రహదారి వినియోగదారు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ం జీవితం చాలా అందమైనది, కానీ చాలా విలువైనది మరియు ఒక్కసారే లభిస్తుంది.అందుకే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా మీ గమ్యస్థానాన్ని చేరుకోవలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ,ప్రెసిడెంట్: పి ఎల్ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్: నరేష్ యాదవ్, ప్రిన్సిపల్ :డా.ఈశ్వర్ దరా, , ఫిజికల్ డైరెక్టర్ : పాండరి, మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ సుమారు 1600 వందల మంది విద్యార్థులు, బేగంపేట టిటిఐ సిబ్బంది సాయి కుమార్ కృష్ణ పాల్గొన్నారు.

# గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి...

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము అన్నారు. ఇక, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు పవన్ కల్యాణ్%ౌ% స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము అని తెలిపారు. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు పవన్. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి%ౌ% వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు. లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని ముఖ్యమంత్రికి తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ అంశంలో ప్రజల్లో విశ్వాసం పెంచేలా చూడాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# రేపు కేబినెట్ లో కీలక నిర్ణయం

రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రేపు కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ %=ఒదీ% ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో "దేశంలోనే బెస్ట్ రోడ్స్" అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

# అమెరికా నుంచి చమురు కొనుగోలు చేస్తాం కానీ: భారత్ షరతు

అమెరికా నుంచి చమురు కొనుగోలుకు భారత్ సిద్ధంగా ఉందని, అయితే సరైన ధర లభిస్తేనే ఈ అంశాన్ని పరిశీలిస్తామని భారత్ స్పష్టం చేసింది. ఈ మేరకు వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల నడుమ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. అమెరికా నుంచి చమురు దిగుమతికి సంబంధించిన ఒప్పందం కుదిరితే, భారత దిగుమతులపై ఉన్న 50 శాతం సుంకాలు తగ్గే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. గతంలో అమెరికా భారత్ 22-23 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం కొనుగోలు చేసేది కాదని రాజేశ్ తెలిపారు

# రైల్వే సదస్సును ప్రారంభించి న కేంద్ర మంత్రి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15...న్యూఢిల్లీలో 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన (ఐ.ఆర్.ఇ.ఇ ), అంతర్జాతీయ రైల్వే సదస్సు (ఐ.ఆర్.సి) 2025ను ప్రారంభించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే మంత్రిత్వ శాఖ సహకారంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (సి.ఐ.ఐ) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 16వ అంతర్జాతీయ రైలు పరికరాల ప్రదర్శన (ఐ.ఆర్.ఇ.ఇ ) 2025 మరియు అంతర్జాతీయ రైల్వే సదస్సు(ఐ.ఆర్.సి) 2025ను కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ఐ.ఆర్.ఇ.ఇ అనేది రైల్వేలు మరియు రవాణా రంగంలో ఆసియాలో అతిపెద్ద మరియు ప్రపంచంలో రెండవ అతిపెద్ద ప్రదర్శన. ఈ సదస్సు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ నాయకులను , ఆవిష్కర్తలను మరియు వాటాదారులను ఒకచోట చేర్చింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైల్వేల ఆధునీకరణపై బలమైన దృష్టి సారించారని, దాని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ 11 సంవత్సరాల కాలంలో దాదాపు 35,000 కిలోమీటర్ల కొత్త ట్రాక్‌లు నిర్మించబడ్డాయని, 46,000 కిలోమీటర్ల రైల్వే లైన్లు విద్యుదీకరించబడ్డాయని ఆయన హైలైట్ చేశారు. ప్రస్తుతానికి భారతీయ రైల్వేలు 156 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, 30 అమృత్ భారత్, మరియు 4 నమో భారత్ సర్వీసులు నడుపుతుందని , ఇవి దేశవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందాయని మరియు ప్రతి సంవత్సరం 7,000 కోచ్‌లు తయారు చేయబడుతుండటంతో మన ఉత్పత్తి స్థాయిలు కూడా గణనీయంగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శన గురించి మంత్రి మాట్లాడుతూ, రైల్వే టెక్నాలజీ, తయారీ, ఆవిష్కరణలలో భారతదేశం యొక్క పురోగతిని ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప ప్రధాన వేదికగా పనిచేస్తుందని, అదే సమయంలో భాగస్వామ్యాలు, పెట్టుబడులు మరియు అభివృద్ధికి నూతన మార్గాలను తెరుస్తుందన్నారు. ఈ సందర్భంగా భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ) మరియు గతి శక్తి విశ్వవిద్యాలయ మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎమ్.ఓ.యూ)పై సంతకం చేయడం జరిగింది. ఈ అవగాహన ఒప్పందం పరిశ్రమ-విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ప్రదర్శన మరియు సమావేశం మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఇందులో పరిశ్రమ చర్చలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, వ్యాపార సమావేశాలు మరియు సాంకేతిక ప్రదర్శనలు ఉంటాయి తద్వారా రైలు రవాణా భవిష్యత్తును రూపొందించడంలో భారతదేశం పాత్రను మరింత బలోపేతం చేస్తాయి.ఐ.ఆర్.ఇ.ఇ



2025 ఆస్ట్రియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ మరియు ఇతర దేశాలతో సహా 14ం దేశాల నుండి 20,000కు పైగా పరిశ్రమ నిపుణులను మరియు 450 కంటే ఎక్కువ ప్రదర్శనకారులను ఒకచోటకు చేర్చుతోంది. ఆధునీకరణ, డిజిటల్ చొరవలు, భవిష్యత్తు అవసరాలను హైలైట్ చేస్తూ భారతీయ రైల్వేలు గతంలో లేని విధంగా అతిపెద్ద పెవిలియన్‌ను ప్రదర్శిస్తోంది.సాంకేతిక పురోగతి, సహకారం మరియు ప్రపంచ అనుసంధానంపై దృష్టి సారించి, "భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రైల్వే: ఆవిష్కరణ, ఏకీకృతం మరియు ప్రపంచ భాగస్వామ్యాలు" అనే అంశంపై చర్చించడానికి ఐ.ఆర్.సి 2025 దాదాపు 500 మంది ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తోంది. నూతన భాగస్వామ్యాలు మరియు వ్యాపార అవకాశాలను ప్రోత్సహించడానికి కొనుగోలుదారు-విక్రేతలు మరియు పరిశ్రమ-ప్రభుత్వం మధ్య పరస్పర చర్యలు చేపట్టడానికి ఈ సమావేశం దోహదపడుతుందన్నారు.



## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటాం

## మహేశ్వరం మండలంలో పలువురికి కెఎల్ఆర్ పరామర్శ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :
ఇటీవల అనారోగ్యం కారణంగా మహేశ్వరం మండలంలో మృతి చెందిన పలువురి కుటుంబాలను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరామర్శించారు.ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలు, పిల్లల చదువుల కోసం ఇబ్బందులు లేకుండా కెఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. తుమ్మలూరు గ్రామంలో మారామోని స్వాతి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినది. ఆమెకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం కేసీతండా, గంగారం తండాల్లో మునావత్ రుకాలి, రాత్లావత్ టిక్లీ మృతి చెందారు. కాంగ్రెస్ నేతలతో కలిసి లక్ష్మారెడ్డి పరామర్శించి... వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. వారు లేనిలోటు తీర్చలేమన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడిని కోరుకున్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కిచ్చెన్న... అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, స్థానికులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థులు

**కృషి,పట్టుదలతోనే, అవకాశాలు అందుతాయి**

**కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిలు పోతరాజు అద్విత 8వ తరగతి, పంచతి మధుప్రియ లను గ్రీనువుడ్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి కరీంనగర్ అండర్ 14 కబడ్డీ గర్ల్స్ విభాగం పెద్దపల్లిలో పోటీలు జరిగాయి. అందులో జగిత్యాల జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. దీనిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన అద్విత, మధుప్రియ లు సంగారెడ్డి పటాన్చెరువులో జరిగే క్రీడలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయవకాశాలు అందుకోవాలని కోరారు.



## రాయికల్ అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15
జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలోని రాయికల్ 1వ అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ ఎలిగేటి సుజాత మొలకెత్తిన గింజలు, ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, పప్పు దినుసులు, ఐరన్ ఉప్పుని వాడాలని తెలియజేశారు.. బెల్లం ఎక్కువ మోతాదులో వాడాలని, ఆకుకూరలలో ఐరన్, విటమిన్, మినరల్స్ ఎక్కువ శాతం ఉంటాయని, అవి జీర్ణవ్యవస్థకు చాలా బాగా తోడ్పడుతుందని తెలియజేసినారు.. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు... ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంపత్ రాజేశ్వరి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు భూపతిపూర్ విద్యార్థి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి సోమ మన్విత్ రెడ్డి అండర్ 14 ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన మన్విత్ రెడ్డిని స్కూల్ యాజమాన్యం గ్రామ ప్రజలు అభినందించారు. మన్విత్ తండ్రి రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి కూడా ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భోగ రాజ శేఖర్, విక్రమ్, సత్యరాజ్ పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలి

**బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలి**

**బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**

దేవరకొండ అక్టోబర్ 15 వార్త మిర్రర్:బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలని, బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ), బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో దేవరకొండ సిపిఐ కార్యాలయం నుండి ఐబీ, కోర్టు, బస్ స్టాండ్ వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించి బస్ స్టాండ్ ముందు 167 జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి. మాట్లాడుతూ.... బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం



వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక కర్త, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు దయచేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ,బిసి హక్కుల సాధన సమితి, బిసి సంఘం నాయకులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,పందుల యాదయ్య,నీలా వెంకటయ్య, మొగిల్లా వెంగలయ్య,లింగంపల్లి అనిత, జనార్దన్ రాజు, వరికుప్పల శ్రీను, రెడ్డి యాదయ్య, కోటేష్, శంసుందర్, కూరెళ్ల కృష్ణమాచారి, గంగిడి రాంరెడ్డి,జక్క మాధవరెడ్డి, జూలూరి జ్యోతిబస్,తోటపల్లి నగేష్, ఎండి మైనొద్దీన్,శ్రీపతి భూపాల్ రెడ్డి,వట్టేపు శివకుమార్, గంగలి పుల్లయ్య,కాటం గోవర్ధన్,మద్ది వెంకటయ్య, జల్లెల్ల లింగామయ్య,ఉడుత జంగయ్య,మావిళ్ల వెంకటయ్య దాసరి మహేష్, పాల్గొన్నారు.

# పెద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ కు కెఎల్ఆర్ హామీ

**స్థానిక ప్రజలతో కలిసి సమస్య పరిష్కరించి నవారు మల్లారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 : అల్మాస్ గూడ గ్రామ పరిధి వైస్సార్ పార్క్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి లీకేజి తో మురుగు నీరు రోడ్ పైన పారుతుండటంతో తీవ్ర ఇక్కట్ల పాలవుతున్న 24, 25 వ డివిజన్ల కి చెందిన ప్రజలు. గత నెల రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ చిన్నదిగా ఉండటం వల్ల మురుగు నీరు పొంగి పొర్లటంతో దూరు వాసనతో భరించలేక పోతున్నామని స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి బుధవారం కొంత మంది స్థానిక ప్రజలతో కలసి సమస్యను పరిశీలించటం జరిగింద వైస్సార్ పార్క్ అంబేద్కర్ విగ్రహం పక్కన కూడలి వద్ద డ్రైనేజి మురుగు నీరు లీకవటంతో 24,25 కి చెందిన రెండు డివిజన్ల ప్రజలే కాకుండా అటు ఇటు వెళ్లే వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజులుగా మురుగు నీరు నిరంతరం పారటం వల్ల రోడ్ పైన నాచు ఏర్పడటం తో వాహనదారులు స్లిప్ అయి కింద పడుతున్నారని .ఈ సమస్య పరిష్కారం కావాలంటే డ్రైనేజి పైప్ లు పెద్దవిగా వేయాల్సి ఉంది ఈ విషయమై స్థానిక మున్సిపల్ డీఈ వెంకన్న దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అయితే ఇందుకు సంబంధించి పైప్ లైన్ కోసం దాదాపు 25 నుండి 30 లక్షల వరకు నిధులు కావాల్సి ఉంటుంది కాబట్టి ఈ డ్రైనేజి సమస్యను మహేశ్వరం ఇంచార్జ్ కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లిగా కొత్తగా డ్రైనేజి నీరు సులువుగా పోవటానికి పెద్ద డ్రైనేజి పైప్ లు వేయిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే వంశీ నరేందర్ చంద్రం హనుమాన్ ప్రసాద్ మల్లేష్ అమరేందర్ ,జగన్,బాబ్జి ,శామ్ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఘన స్వాగతం పలికిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్) సెప్టెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీ ఆటోగ్రాఫి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దశదిన కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు బ్లూ ఫ్లాక్స్ హోటల్ లో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ గత పది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు నమోదు చేసినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికలలో సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు లాగా గెలిపిస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో పట్టణం స్థాయిలో పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం సమచిత పదవులు కల్పిస్తామని అన్నారు పలు సమస్యలపై కార్యకర్తలు మంత్రిదృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరించాలని చెప్పడం జరిగింది అలాగే పలు సమస్యలపై లెటర్లు కూడా వ్రాయడం జరిగింది ఇలాంటి సమస్యలున్న కార్యకర్తల కోసం మా ఇంటి డోర్లు ఎల్లప్పుడూ తెరిసి ఉంటాయని ఎప్పుడైనా ఏ సమయంలో అయినా మా ఇంటికి రావొచ్చని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ పిట్టల బాల



రాజ్ ఇలియాస్ దాసరి మధు దేవరకొండ నరసింహ చారి మజర్ శిగ నరేష్ గౌడ్ జువ్వగాని శ్రీధర్ బింగి నరేష్ దేవరకొండ నరసింహ చారి చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ శ్రవణ్ రెడ్డి బర్రె నరేష్ పొట్ట శివ సాల్వేరు ఉపేందర్ కాకునూరి మహేందర్ పిట్టల బాలరాజ్ మంచు కంటి కృష్ణమూర్తి పల్లెర యాదగిరి మహేందర్ ప్రభాకర్ సాయి నరేందర్ తదితరులు పాల్గొనడం జరుగుతుంది

# ప్రశ్నార్థకంగా కల్వకుర్తి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల భవితవ్యం..?

**- ఆహారం లేదు.నీళ్లు లేవు. ఆశా వైద్య లేదు. పిల్లల జీవితం చీకట్లో..!**

**- చనిపోయిన కుక్కని తీసి పెట్టలేని పాలన లో జీవిస్తున్న పిల్లల భవిష్యత్తు**

**- అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల ఆకలి ధర్నా**

కల్వకుర్తి, అక్టోబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. వంట సిబ్బంది జీతాలు రాకపోవడంతో విధులను వదిలేయగా, తినడానికి ఆహారం లేకపోవడంతో విద్యార్థినులే వంట పనులు చేసేందుకు దిగి వచ్చారు. గత రెండు రోజులుగా ఆకలితో అలమటించిన విద్యార్థులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.తినడానికి తిండిలేక,




త్రాగేందుకు మంచినీరు అందక విద్యార్థులు బలహీనమవుతున్నారు. హాస్టల్ పరిసరాల్లో అపరిశుభ్రత ఉంది. గ్రౌండ్‌లో చనిపోయిన కుక్క రెండు రోజులుగా అలాగే ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. డ్రైనేజీ సమస్యను లేవనెత్తిన విద్యార్థుల పై హెడ్‌మాస్టర్ చంద్రశేఖరరావు దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు గదుల్లోకి ప్రవేశించడంతో విద్యార్థులు చలితో వణుకుతున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరుగుతున్నా అధికారులు



స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సీజనల్ జ్వరాలతో విద్యార్థులు బాధపడుతున్నా పాఠశాలలో ఏ.ఎన్.ఎం లేక వైద్యసేవలు అందకపోవడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది.తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ, "ప్రభుత్వ పాఠశాలల్లో మా పిల్లల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందనే ఆశతో పంపించాం.కానీ ఇలా అవస్థలు పడుతుం డటం కలత కలిగిస్తోంది" అని వాపోతున్నారు .ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థుల ఆహార, నీరు, వైద్య సదుపాయాలు, శుభ్రత, భద్రత అంశాల్లో సత్వర చర్యలు తీసుకోవాలని స్థానికులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరిస్తున్నారు.

# పేద ప్రజల కుటుంబాలకు అండగా నిలిచిన జనహృదయ నేత

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణ రెడ్డి
సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15( వార్త మిర్రర్ ): నారాయణపురం మండలం చిమీర్యాల గ్రామం నిరుపేద కుటుంభానికి చెందిన బోడిగే రవి ఇటీవల అకాల మరణం చెందిన వార్త తెలుసుకొని.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్దిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి... ముగ్గురు పిల్లల (విష్ణు,అమ్ములు,శాస్విత) భవిష్యత్తుకు భరోసాగా 1,00000/-లక్ష రూపాయలు అందజేస్తానని ప్రకటించడం జరిగింది మరియు చదువులకు సహకరిస్తానని తెలియజేయడం జరిగింది.అదేవిధంగాసర్వేల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చలమల్ల కృష్ణారెడ్డి గారు,మండలోజు కిరణ్ అకాల మరణం.



విచారణ వ్యక్తం చేస్తూతనకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని తెలుసుకొని ఆ యొక్క కుటుంబానికి 25000 రూపాయలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునుగోడు నియోజకవర్గం ముద్దుబిడ్డ చలమల్ల కృష్ణారెడ్డిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహ్మా గౌడ్ బ్లాక్



కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు రాసమల్లయాదయ్య మండల నాయకులు బిట్టు సత్యనారాయణ అన్నం మల్లేష్ శ్రీరామోజ్ హరి కుమార్ చిలువేరు నరసింహ బైకని నరేందర్ యాదవ్ చెక్క నరసింహ పగిల్ల కృష్ణ బోయ నర్సింహ దోతి లింగస్వామి అబ్బగోని వంశీ ఏపూరి శివయ్యతదితరులు పాల్గొన్నారు

## ఎం ఎల్ ఏ డా,సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం..



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15

జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలోని, జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో బుధవారం రోజున జగిత్యాల శాసన సభ్యులు డా,,సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జగిత్యాల శాసన సభ్యులు డా,సంజయ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి అని, వీటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారు అని, పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని గ్రామ ప్రజలకు, గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డా,,నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో నెల రోజుల పాటు పోషణ మాసం కార్యక్రమం ప్రతి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించడం జరుగుతుంది అని, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెర తక్కువగా తీసుకోవాలి అని దీని ద్వారా మనం ఆరోగ్యకరంగా ఉంటామని తల్లులకు, గ్రామప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమ%శీ%తం కార్యక్రమం, 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడి నూతన భవన నిర్మాణం కొరకు భూమి పూజ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డా,,సంజయ్ కుమార్, మండల రెవెన్యూ అధికారి వరనందన్, మండల మండల పరిషత్ అధికారి రమాదేవి, జగిత్యాల జిల్లా శిశుసంక్షేమ శాఖ అధికారి డా,,నరేష్, జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత, మండల ఏం.పి.ఓ రవిబాబు, మండల విద్యాశాఖ అధికారి గంగాధర్, ఎ.పి.యం రాజయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ రాజమల్లయ్య, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ ప్రకాష్, హెడ్ మాస్టర్ లు మహిపాల్, శ్రీలత, సూపర్వైజర్ లు రాజశ్రీ, లావణ్య, కవిత, పద్మావతి, షైనీ, నిర్మల, భాగ్యలక్ష్మి, రాధ, సువర్ణ, శ్రీలక్ష్మి, స్వరూపరాణి, పోషణ అభియాన్ కోర్డినేటర్ లక్ష్మణ్, ఐ.కె.పి రిసోర్స్ పర్సన్ లు పావని, విజయ, ఎ.ఎన్.ఎం. జ్యోతి ,ఎం .ఎల్ .హెచ్.పి నవ్య , అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, ఆశలు, గర్భిణిలు, బాలింతలు, తల్లులు, పిల్లలు, రాయికల్ అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రాజగోపాల్ రెడ్డి 'మునుగోడు' అభివృద్ధిపై దృష్టి పెట్టండి.

**చర్లగూడెం ప్రాజెక్ట్ పూర్తి చేయించండి.**

**కాలుష్య కంపెనీల దుర్వాసన నుండి**

**ప్రజల ప్రాణాలను కాపాడండి.**

**ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యం పంచి ప్రజల ఆరోగ్యాలను పాడు చేసిందే మొదటగా రాజగోపాల్ రెడ్డి.**



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15 ( వార్త మిర్రర్):స్థానికులే మద్యం టెండర్ల లో పాల్గొనాలని చెప్పే ఎమ్మెల్యే స్థానికేతరులైన మీరు మా మునుగోడులో పోటీ ఎలా చేశారు ? స్థానికులే చేయాలి కదా అని విలేకరుల సమావేశంలో మట్లాడిన బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం. నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ బిక్షం మాట్లాడుతూ.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముందుగా నియోజకవర్గ అభివృద్ధి మీద దృష్టి పెడితే బాగుంటుందని సూచించారు. ఈ ప్రాంత రైతన్నల కష్టాలు తీర్చేందుకు చర్లగూడెం ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినారు, 20 నెలలు గడుస్తున్నా పనులలో పురోగతి లేదనే విషాయాన్ని గుర్తు చేశారు. చర్లగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మద్యం టెండర్ల విషయంలో వైన్స్ షాపులకు నియోజకవర్గ స్థానికులే టెండర్లలో పాల్గొనాలని మునుగోడు ఎమ్మెల్యే నిబంధన కొంత విడ్డూరంగా అనిపిస్తుందని, వైన్స్ ల సమయపాలనలో మార్పు పద్ధతి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తే మేము కూడా అంగీకరిస్తాం, కానీ మా ఒక్క దగ్గర ఇలా అంటే ఎలా? స్థానికేతరులు మద్యం టెండర్లలో పాల్గొనొద్దని చెప్పే మీరు, మరి మా నియోజకవర్గానికి స్థానికేతరులుగా మీరు ఉంటారు కాబట్టి మా నియోజకవర్గానికి స్థానికుడే పోటీ చేయాలని కూడా చెప్పండి అన్నారు. వందల కొద్ది కంపెనీల నుండి నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ ప్రాంతంలో వేదజల్లుతున్న కాలుష్యం, దుర్వాసన నుండి ప్రజల ప్రాణాలను కాపాడని మొదటగా కంపెనీలను నివారించండి అని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన మీరు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సహకరిస్తేలేదనే సాకుతో నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు పడతలేవాని ప్రశ్నించిన మీరు ? మరి ఇప్పుడు స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మీరు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కూడా నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు ఎందుకు పడటం లేదని ప్రశ్నించారు. కోట్ల రూపాయలతో మునుగోడు నియోజకవర్గానికి నిధుల వదల కురిపించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి లో ముందు వరుసలో మొదటి స్థానం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాల గురించి మాట్లాడే మీరు ఎన్నికల్లో మద్యం ఏరులై పారించి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలను పాడుచేసే ప్రక్రియ ప్రారంభించిందే మీరనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లారీ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల శ్రీనివాస్,చిలువేరు వెంకులు,చిలివేరు యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి,బాకారం నాగరాజు, దూసరి శ్రీశైలం, చిలువేరు శ్రీశైలం, సుర్వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత దూరం

### -నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి గర్భిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం అందించడం వల్ల వారితో రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగాతీర్చిదిద్దవచ్చని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. పోషణ మాహ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో పానగల్, చర్లపల్లి, గొల్లగూడ సెక్టాలలోని గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోషణ మాహ్ కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహన అందుతుందని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనీమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైన పరిస్థితులు కల్పించుకోవాలని చెప్పారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అంటే ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని పేర్కొన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగడంతోపాటు రక్తహీనత, శక్తి, మాంసకృతుల లోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురి కారన్నారు. పౌష్టికాహారంలోపం వల్ల బరువు తక్కువగా ఉండటం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలతోపాటు శ్వాస తీసుకోవడం, గుండె కదలికలు, బుద్ధి మాంద్యం, మృత జననాలు, పిల్లల మరణాలు, పురిటి మరణాలు సంబవిస్తాయని తెలిపారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మమ్మ, పార్వతి, సరస్వతి, అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మీ, అనిత, సరిత, భాగ్యలక్ష్మీ, రజిత, సునంద, సావిత్రమ్మ, ప్రకృతాంబ, రాజేశ్వరి, పద్మ,

## నల్లగొండ జిల్లాలో 375 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్




మిర్యాలగూడ , అక్టోబర్ 15:- (వార్త మిర్రర్)

ఖరీఫ్ ధాన్యం కనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం ఆదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకుగాను 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించామని, ఇంకా మరో 25 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకునెందుకు అవకాశం ఉందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించే విషయంలో లారీల సమస్య తలెత్తకుండా చూడాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్లు ,అలాగే తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మండల స్థాయిలో ఐకెపి కేంద్రాలకు సంబంధించి ఏపీఓలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హార్వెస్టర్ల వివరాలను సైతం సేకరించాల్సిందిగా ఆయన ట్రాన్స్పోర్ట్ , పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేందుకు ముందుగా 40లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అంతక ముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ సాధించిందని, ఈ వానాకాలం 148.3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ లో పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని, ప్రత్యేకించి ధాన్యం రవాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ రవాణ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మేందుకు నిరీక్షించే పరిస్థితి తీసుకురావద్దన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఈ విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గత యాసంగి సీజన్ లో అధికారులు, మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో సత్ఫలితాలను సాధించడం జరిగిందన్నారు .రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించారని, అదేవిధంగా 2025- 26 ఖరీఫ్ ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న, సోయా పంటల సేకరణపై కూడా దృష్టి సారించాలన్నారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## బీసీ భవనంలో వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం



మిర్యాలగూడ, అక్టోబర్ 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలేబిసి భవనంలో వసతులు కల్పించాలని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. భవనంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో- కన్వీనర్ దాసరాజు జయరాజు, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు కోల సైదులు, నల్లగంతుల నాగభూషణం, మాజీ కౌన్సిలర్లు చిలుకూరి శ్యామ్, మహమ్మద్ ఇలియాస్ ఉన్నారు.

## పెద్ద అంబర్ పేట్ గండి మైసమ్మను దర్శించుకున్న వార్త మిర్రర్ పాత్రికేయులు



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

పెద్ద అంబర్ పెట్ లో కొలువుదీరిన గండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన. వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, పోచంపల్లి వార్త మిర్రర్ రిపోర్టర్ రామ్ రెడ్డి, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గండి మైసమ్మ ఆలయంలో ప్రముఖ రియాల్టర్ ఏ.ఎస్ రావు అమ్మవారికి మొక్కులు చెల్లించి, తన మిత్రులను, బంధువులను పిలిపించుకొని అమ్మవారి ఆలయంలో, యాట కోసి, పలు రియల్ ఎస్టేట్ లో పనిచేస్తున్న మార్కెటింగ్ మిత్రులను ఆహ్వానించి వారికి అమ్మవారి ఆశీస్సులతో.! ఆతిథ్యాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రియల్ ఎస్టేట్ అధిపతులు మాట్లాడుతూ ఏ, ఎస్ రావు రియల్ ఎస్టేట్ రంగంలో నీతి నిజాయితీకి నిదర్శనం అని అన్నారు, తన రియల్ ఎస్టేట్ రంగంలో పేద మధ్యతరగతి ప్రజలు భూమిపై ఇన్వెస్ట్ చేసేలా పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా బలపడేలా ఏ.ఎస్ రావు కృషి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పలు రియల్ ఎస్టేట్ సీ .ఎండీ లు మార్కెటింగ్ ఏజెంట్లు ఏ ఎస్ రావు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి......



మాదాపూర్ వార్త మిర్రర్ : గుర్తు తెలయని వ్యక్తి రోడ్డు పై నడుచుకుంటు వెళుతుండగా ఆటో ఢీ కొని మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తి రాత్రి 9:58 నిమిషాలకు కార్ ఫ్యాక్టరీ (సెకండ్ హ్యాండ్ కార్ షో రూం) వద్ద నడుచుకుంటు వెళుతుండగా గుర్తు తెలియని ఆటో వేగంగా వచ్చి వ్యక్తిని ఢీ కొట్టింది. స్థానికుల సమాచారం మేరకు మాదాపూర్ కానిస్టేబుల్ ఏ. రాజు, వెంకటయ్యలు ఘటన స్థలానికి వెళ్లి చూడగా తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. దీంతో వ్యక్తిని 108 కి కాల్ చేసి ఉస్మానియా దవాఖానాకు తరలించగా తెల్లవారు జామున 3:30 గంటలకు చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి 82 నుండి 35 సంవత్సరాల వయసు ఉంటాడని, అతని కుడి చేతిపై మహదేవ్ అని పచ్చబొట్టు వేసుకొని ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాల తెలిసిన వారు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు.



## డబల్ బెడ్ రూములు లబ్ధిదారుల విచారణ ప్రక్రియ నిర్వహిస్తున్న అధికారులు

మిర్యాలగూడ అక్టోబర్ 15:-( వార్త మిర్రర్) నెల రోజుల లోపు కచ్చితంగా లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వాగ్దానంలో భాగంగా మిర్యాలగూడలో అన్ని వార్డులలో విచారణ ప్రక్రియ నడుస్తున్నది. లబ్ధిదారులను విచారణకు వచ్చిన వచ్చిన ప్రభుత్వాధికారులకు అందుబాటులో ఉండి ఎంక్వయిరీ పారదర్శకంగా ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్నారు. సర్వే అనంతరం త్వరలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులందరు ఖచ్చితంగా వస్తున్నందుకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ సంస్థ ఫౌండర్ చైర్మన్ మాధవచారి, జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చే ప్రక్రియ చాలా త్వరగా ప్రారంభించి కేటాయించబోతున్నందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కలెక్టర్ ఇలా త్రిపాఠీ, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సగర విద్యార్థిని" విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి చాటుదాం.

### ప్రతిభ పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి లావణ్య శ్రీరామ్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.! తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 2024బి2025 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించినటువంటి సగర విద్యార్థి, విద్యార్థినీలకు హైదరాబాద్ లో రవీంద్ర భారతి వేదికగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందించబడతాయి అన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని సగర విద్యార్థినీ విద్యార్థుల మన ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా మన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ లావణ్య శ్రీరామ్ సగర




## ప్రైవేట్ స్కూళ్ల బస్సులను ఆకస్మిక తనిఖీలుచేసిన డిటీఓ లావణ్య

మిర్యాలగూడ, అక్టోబర్ 15:-

మిర్యాలగూడలోని పలు స్కూళ్ల బస్సులను నల్గొండ జిల్లా రవాణా శాఖాధికారి లావణ్య , మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వి.చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్కూల్ బస్సుల్లో అటెండర్లు లేని, ఓవర్ లోడ్ ,ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లేని 9 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఎంవీఐ కార్యాలయంలో విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. విద్యాసంస్థల బస్సుల యజమానులు రవాణా శాఖ నిబంధనలు పాటించాలని, ప్రతి బస్సుకు ప్రాక్సిమిటీ మిర్రర్ ఏర్పాటు చేయాలని, అటెండర్ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లేకుంటే స్వాదీనం చేసుకుంటామని, కేసులు నమోదు చేస్తామన్నారు. వాహన తనిఖీల్లో ఏఎంవిఐలు సోనిప్రియ, భాస్కర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

### ప్రభుత్వాని హెచ్చరించిన కొండమడుగు నాగమణి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్ భువనగిరిలో జరగగా ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500/ చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు. అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా




మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో మండలపాల్గొన్నారు నాయకురాలు కొండ హైమావతి, అన్నంపట్ల బాలమని తదితరులు పాల్గొన్నారు

# పశు సంవర్ధక శాఖ సిబ్బంది రైతులను చైతన్య పరచాలి

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ , అక్టోబర్ 15:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి పశు వైద్య శాల ఆవరణలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ టీకా వేసి పశువుకు గుర్తింపు ట్యాగ్ వేశారు.ఈ సందర్భంగా నెల రోజుల పాటు కొనసాగే గాలి కుంటు నివారణ కార్యక్రమ గోడపత్రిక, కరపత్రికలను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జీవీ రమేష్ అందించగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వాటిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ సిబ్బంది చిత్తశుద్ధి తో తమ విధులను నిర్వర్తిస్తూ రైతులను చైతన్య పరచాలని కోరారు.రైతులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశు సంపదను కాపాడుకోవాలని కోరారు. వ్యవసాయంలో పశుసంపద వలన తయారయ్యే సేంద్రీయ ఎరువుల వాడకం పెంచుకొని రసాయన ఎరువులను తగ్గించాలని కోరారు. తద్వారా బలమైన ఆరోగ్యకర ఆహారాన్ని ఉత్పత్తి చేయగలమని సూచించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ సిబ్బందికి సహకరించి అందరూ తమ పశువులకు తప్పని సరిగా గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ యాధ్గారుపల్లి పశువైద్యశాల ఆవరణ లో మొక్కలు నాటారు.జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారిడాక్టర్ జీవీ.రమేష్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రతీ ప్రాంతం లో ఉన్న ప్రతీ పశువుకు



టీకాలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని గాలికుంటు వ్యాధి పూర్తి నివారణకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందుకు రైతులు సహకరించాలని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి,యాధ్గార్ పల్లి, కాల్వపల్లిమాజీ ఎంపీటీసీలు అప్పనబోయిన వెంకటయ్య, తలకొప్పుల సైదులు,మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య,మాజీ వార్డు మెంబర్లు జిట్టబోయిన వెంకన్న, నాగిరెడ్డి, వెంకటరెడ్డిఅనేక మంది రైతులు, పశు వైద్య శాఖ నిడమానూరు, మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ జె. వెంకట్ రెడ్డి ,డాక్టర్ ఎం.శంకర్ రావు, తుంగపాడు, ఆలగడప, దామరచర్ల, త్రిపురారం పశువైద్యధికారులు డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్,డాక్టర్ ఎన్.దుర్గరమాదేవిడాక్టర్ ఎం.సందీప్,డాక్టర్ నాగేందర్,పారా సిబ్బందిచిరంజీవి, జానీపాషా, కృష్ణ, శ్రీకాంత్, నాగేందర్, నాగరాజు, రమ్య, సిబ్బందినారాయణ, శ్యాంసింగ్, నర్సయ్య, వాల్యాలు,గోపాలమిత్రలుజివెంకట్రెడ్డి, ప్రభాకర్, సందీప్, విజయ్, శ్రీను పంచాయతీ సెక్రటరీ విజయ్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఎత్తివేసే కుట్ర

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15.ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి నయా పైసా కూడా ఇవ్వకుండా ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పనుతుందని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆరోపించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శ్రీను నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలలో ఉచిత విద్యను అందించే పథకమైన బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో 180 కోట్ల రూపాయలు బకాయి ఉన్నది. ప్రవేట్ పాఠశాల విద్యాసంస్థల యాజమాన్యం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికై చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఏనాడు కూడా ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలకు ఫీజు బకాయిలు చెల్లిస్తూ వచ్చింది. ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం ద్వారా ఒకటి నుండి 4వ తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 28 వేల రూపాయలు ట్యూషన్ ఫీజు మరియు ఐదు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు సంవత్సరానికి 42,000 గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం చెల్లిస్తూ వచ్చింది.ఈ సంవత్సరం దసరా సెలవుల తర్వాత ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రుల పై తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయి. గత వారం రోజులుగా



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కలెక్టరేట్ ముందు ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమి పట్టకుండా నిర్లక్ష్యంగా ఉన్నది. ఈరోజు టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కటి హెచ్చరిస్తున్నాము త్వరలో ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద ఉన్న 180 కోట్ల రూపాయల బకాయిను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ఓయూలో బీసీ స్టూడెంట్స్ జేఏసీ ఏర్పాటు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15... తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సాగుతున్న ఉద్యమానికి మద్దతుగా ఓయూ విద్యార్థి సంఘాలు పోరుబాట పట్టనున్నాయి.బుధవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై విద్యార్థి సంఘాల కార్యచన' కార్యక్రమం బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొ.కొండా నాగేశ్వరరావు,ప్రొ.రామ్ షెఫర్డ్ తెలంగాణ ఉద్యమ కారులు క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృధ్విరాజ్,జంపాల రాజేష్,కెవిపిఎస్ స్కైలాబ్,టిపిఎస్ చైర్మెన్ వలిగొండ నర్సింహ,డిబిఎస్ఏ దర్శన్,ఎమ్ఎన్ఎస్ పాల్వాయి నగేష్,జటంగి సురేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వర్సిటీలోని విద్యార్థి సంఘాలు విద్యార్థి జేఏసీగా ఏర్పడి విద్యార్థులను చైతర్యపరుస్త రిజర్వేషన్లు సాధనకు కార్యోన్ముకులుగా తయారు చెయ్యాలన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ విద్యార్థి జేఏసీ డిమాండ్ చేసింది.బీసీఎస్ఎఫ్,టిఎస్పీ, టిఎస్ఏ,పిఎస్యూ,ఎంఎస్ఎఫ్,డిబిఎస్ఏ, టిఎస్ఎఫ్, సేవా దళ్,జనసేవా సమితి, జేవిఎస్,ఎస్టిఎస్ఏ ,ఎస్ఎస్యూ,హంసా, డిఎస్ఏ, ఎన్బివిఎస్ లాంటి 25కు పైగా ఉస్మానియా విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు జేఏసీలో



భాగస్వామ్యమైనట్టు జేఏసీ నాయకులు తెలియజేశారు.బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించకపోతే సుధీర్ఘ కార్యచర్యణతో అన్ని రాజకీయ పార్టీలను గ్రామగ్రామాన ఎండగడుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బారి అశోక్ కుమార్,నామ సైదులు,జంపాల రాంబాబు,ఎన్ ఎమ్ శ్రీకాంత్,గణేష్,నూకల మధు,మంద రాజు, కోలా శేఖర్, భూషన్ వెంబటి అభిలాష్ అశ్విన్,ప్రశాంత్ భాస్కర్ వెంకట్, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15 ...తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేసి ముగ్గురు లేక అంతకంటే ఎక్కువ సంతానం కలిగిన కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆల్ ఇండియా ట్రైబల్ జెఏసి చైర్మన్ రవీందర్ నాయక్ ప్రకటన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే అంశంపై స్పందించిన పలువురు మంత్రులు సైతం రూల్‌ను బ్రేక్ చేస్తామన్న సంకేతాలివ్వడం ఆసక్తి రేపింది.ఆ మధ్య ఏపీ సీఎం చంద్రబాబు సంతానం లిమిట్ ఎత్తివేశారని తెలిపారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ఈ నిబంధనని అమల్లోకి తీసుకురాగా ఆ తర్వాత జరిగిన పలు మార్పులతో ఆ రూల్‌ను చంద్రబాబు బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ఇక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాన్ని టచ్ చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలనీ ఆల్ ఇండియా ట్రైబల్ జెఏసి చైర్మన్ రవీందర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. చాలామంది ఆశావాహులు నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనుకునే వారు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ నెల 16వ తేదీన జరిగే మంత్రి మండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి వెంటనే పంచాయతీరాజ్ చట్టాన్ని మార్చి ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి కూడా అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా వరకు సాధారణ ప్రజల మద్దతు మరియు ఓటు బ్యాంక్ పెరిగే అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని పరిశీలించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని లంబాడీల ఆత్మగౌరవ వేదిక నాయకులు కొర్ర శరత్ నాయక్ నాయకులు కోరారు. గతేడాది డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలోనూ ఈ ప్రతిపాదన రాగా మంత్రివర్గం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీ



రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేసే యోచనలో ఉన్నట్టు ప్రజలు భావిస్తా ఉన్నారు . ఇటీవలి కాలంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోతోందని, ఈ క్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కూడా తగ్గే చాన్స్ ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయన్నారు. దీంతో పాత రూల్ బ్రేక్ అవుతుందని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలను కనాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ మేరకు ఏపీలోని పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. దీంతో తెలంగాణలోనూ అదే జరుగుతుందన్న చర్చ జోరుగా సాగింది. కానీ పంచాయతీరాజ్ చట్టంలోని రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సెక్షన్ 21(3)ని మాత్రం సవరించలేదు. దీంతో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేసి సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని పలువురు నాయకులు ధరావత్ సురేష్ నాయక్, ఉస్మానియా రీసెర్చ్ స్కాలర్ బాబు , చందులాల్ రాథోడ్, తేజావత్ ప్రవీణ్ నాయక్ సూర్యనారాయణ, డాక్టర్ బాలసుబ్రమణ్యం తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి మండలి కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ గిరిజన సంఘాల నాయకులు ఈనెల 18న బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బందుకు మద్దతు ప్రకటించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష ఎస్సై మాధవరెడ్డి




కల్వకుర్తి అక్టోబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డ, పరుశు రాములు, తండ్రి నరసింహ (34) గ్రామం ముకురాల కల్వకుర్తి మండలం నాగర్ కర్నూల్ జిల్లా, వాసుకి ఒకరోజు జైలు శిక్ష 600 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న చట్టపరంగా శిక్ష విధించబడుతుంది అంటూ పేర్కొన్నారు.



## శ్రీ రాజ్యపాల ముత్యాలమ్మ దేవాలయానికి నిత్య దీపారాధన కు నూనె పంపిణీ

### గ్రామ ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి రాపర్తి సురేష్ గౌడ్


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలోని శ్రీరాజ్యపాల ముత్యాలమ్మ దేవాలయానికి నిత్య దీపారాధన కొరకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 10 కేజీల నూనె, పూజా సామాగ్రి లను నిత్యం గుడిని అలంకరించే చిలివేరు లింగమ్మకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో రాపర్తి కరుణాకర్, పాత్రికేయులు సికిలమెట్ల ప్రభాకర్, డాక్టర్ దోమలపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి ఆచరణీయం: కెఎల్ఆర్

### జీవితాంతం మిస్సైల్ మెన్ ఆదర్శాలు కొనసాగిస్తాలి

### -కలాంతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్న కిచ్చెన్న



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 : పేద విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చే లీడ్ ఇండియా కెఎల్ఆర్ ట్రస్ట్ స్థాపనకు స్ఫూర్తి మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం గారేనని కెఎల్ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా సంస్థల అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.దివంగత నేత ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా గత స్మృతులను లక్ష్మారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కలాం స్ఫూర్తితోనే లీడ్ ఇండియా ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.సేవకుడే నాయకుడు: కెఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ చేస్తూ.... అనేక మంది అనార్తులు, పేదలకు సహాయ, సహకారాలు అందిస్తున్నామని కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు.మహానీయుడు ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి, ఆదర్శాలు నా జీవితాంతం కొనసాగిస్తానని కెఎల్ఆర్ అన్నారు.



## ఎమ్మెల్యే గాంధీ జన్మదిన సందర్భంగా ఆసుపత్రిలో బలరాంయాదవ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రియతమ నాయకులు పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకల ను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారు ప్రజల కి మరిన్ని విశేషమైన సేవలు అందించాలని అలాగే రాజకీయలలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, ప్రజల ఆశీస్సులతో పాటు పరమేశ్వరుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ చంద్ర కృష్ణ, రమేష్ యాదవ్, అవదీష్ నారాయణ, సన్నీ యాదవ్, నాగరాజు, రేపల్లె అశోక్ ,నరసింహ, ప్రేమ్ సాయి, సంజు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి దే గెలుపు.....మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15... బిఆర్ఎస్ కాంగ్రెస్ పరిపాలనపై విసుగు చెందిన ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి అన్నారు. బుధవారం అధికారికంగా బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి జాతీయ నాయకత్వం ప్రకటించిందని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సుమారు 38 మంది నాయకులము జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్లో గత మూడు నెలల నుండి బిజెపి గెలుపు కోసం పనిచేస్తున్నామని, తప్పకుండా దీపక్ రెడ్డి సమర్థుడని,ఆయన చేసిన సేవలు వల్ల సునాయాసంగా గెలుస్తాడని మేకల సారంగపాణి అన్నారు. ఈరోజు వారిని కలిసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జిలు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ప్రకాష్ గౌడ్, కన్నా బిరామ్, ప్రభు గుప్తా, గణేష్ ముదిరాజ్, శారద మల్లేష్, కొల్లి నాగేశ్వరరావు, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు నీలం శ్రీనివాస్, సేతు మహేష్,సాయి దత్తు తదితరులు పాల్గొన్నారు.